తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
ఆదివారం
15 డిసెంబర్ 2024
పేజీలు : 08
Follow :



# అలంపూర్ కోర్టు అదాలత్‌లో 3387 కేసులు పరిష్కారం

**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 14 (జనంసాక్షి) :** అలంపూర్ జ్యూడిషియల్ మేజిస్ట్రేట్ ఫస్ట్ క్లాస్ కోర్టులో శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ లో 3387 కేసులు పరిష్కరించినట్లు న్యాయసేవాధికార సంస్థ చైర్మన్ న్యాయమూర్తి మిథున్ తేజ తెలిపారు. శనివారం నిర్వయించిన అదాలత్ లో 16 కేసులు రాజీ మార్గము ద్వారా కావడం జరిగిందని, అందులో ఒకే కుటుంభ సభ్యులపై ఒకరి పై మరోకొకరు పెట్టుకొన్న కేసులుండడం తో న్యాయమూర్తి మాట్లాడి రాజీకుదుర్చారని, 3371 కేసులలో నేరస్తులు నేరము ఒప్పు కోవడము ద్వార జరిమానా విధించగా 5,47,590 రూపాయలు నగదు రావడం జరిగిందని, కోర్ట్ ప్రాంగణం లో నిర్వయించిన జాతీయ అదాలత్ కు భారతీయస్టేట్ బ్యాంకు జనరల్ మేనెజర్ ప్రకాష్ చంద్ర బరోబు , డివిజినల్ మేనేజర్ బినోద్ కుమార్ సిన్హా, రీజినల్ మేనేజర్ సునీత, అలంపూర్ కోర్ట్ పరిధిలో ని భారతీయ స్టేట్ బ్యాంకు వివిధ శాఖా ల మేనేజరులు హాజరయ్యారు .అనంతరం వారు న్యాయమూర్తిని శాలువాతో పూల బొకేతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్, న్యాయవాదులు శ్రీధర్ రెడ్డి, తిమ్మారెడ్డి, శ్రీనివాసులు, వెంకటేష్, రాజేశ్వరి పాల్గొన్నారు.

# విద్యతో పాటు సంపూర్ణ ఆరోగ్యం

**పదహారేళ్ల అనంతరం డైట్ చార్జీలు పెంచిన ఘనత ప్రభుత్వానిదే.. ● హత్నూర గురుకులంలో.."నూతన డైట్ మెనూ : మంత్రి సురేఖ**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14, (జనం సాక్షి):** గురుకుల విద్యార్థునులకు నాణ్యమైన విద్యతో పాటు సంపూర్ణమైన ఆరోగ్యం కోసం నూతనంగా డైట్ మెనూను తయారు చేసి ప్రారంభించామని,16 సంవత్సరాల అనంతరం 200 శాతం డైట్ చార్జీలు పెంచిన ఘనత కేవలం కాంగ్రెస్, సీఎం రేవంత్ రెడ్డి సర్కారు దేనిని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టం చేశారు. శనివారం సంగారెడ్డి జిల్లా, హత్నూరలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులకు నూతన డైట్ చార్జీల పెంపు, కామన్ డైట్ మెనూలను కలెక్టర్ వల్లూరి క్రాంతితో కలసి మంత్రి ప్రారంభించారు. ఈ రోజు నుండి రాష్ట్ర వ్యాప్తంగా నూతన మెనూ ప్రకారం భోజనాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల వసతి గృహాల్లోని విద్యార్థునులు అనేక సమస్యలతో సతమతమయ్యారని, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి





సారథ్యంలో 16 సంవత్సరాల అనంతరం డైట్ చార్జీలను పెంచిన ఘనత సర్కార్ దే నన్నారు. మెనూ ప్రకారం విద్యార్థులకు ప్రతిరోజు భోజనాలు అందించే బాధ్యత ఆయా గురు కులాలకు చెందిన ప్రిన్సిపల్స్ దేనని స్పష్టం చేశారు. విద్యార్థునులకు మెరుగైన మెనూ అందించకుంటే సంబంధిత కాంట్రాక్టర్లను వెంటనే తొలగించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. సంగారెడ్డి జిల్లాకు రెండు ఇంటిగ్రేటెడ్ స్కూలు మంజూరయ్యాయని, నిర్మాణ పనులు చురుగ్గా కొనసాగుతున్నట్లు తెలిపారు. ప్రస్తుత తరుణంలో విద్యార్థులు చాలా సున్నితంగా ఉన్నారని, వారిని తరచుగా తల్లిదండ్రులు తిట్టకూడదని, కుటుంబ సమస్యలు విద్యార్థునుల ముందు చర్చించు కోవద్దని మంత్రి సూచించారు.

**సంక్షేమ వసతిలోనే చదువుకున్న : కలెక్టర్ క్రాంతి**

విద్యార్థునులు కష్టాన్ని ఇష్టంతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని, తాను సైతం ప్రభుత్వ సంక్షేమ వసతి గృహంలోనే చదువు కొని ఐఐటీలో 936 ర్యాంకు సాధించి, ఢిల్లీ ఐఐటీలో ఇంజనీరింగ్ పూర్తి చేసి, సివిల్స్ లో ఐఏఎస్ గా ఎంపికైనట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి విద్యార్థునులకు గుర్తు చేశారు. మెనూ ప్రకారం విద్యార్థినులకు భోజనాలు అందుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రభుత్వం విద్యార్థునులకు పౌష్టిక ఆహారం అందేలా ఆకుకూరలు, గుడ్లు, చికెన్, మటన్, నెయ్యి, పప్పు ధాన్యాలు ఉండేలా ప్రభుత్వం కామన్ మెనూ రూపొందించిందని స్పష్టం చేశారు. ప్రభుత్వం కల్పిస్తున్న వసతులను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో డిప్యూటీ సీఈఓ స్వప్న, ఆర్డిఓ రవీందర్ రెడ్డి, ప్రిన్సిపల్ మధుసూదన్, వైస్ ప్రిన్సిపల్ శ్రీకాంత్, వివిధ శాఖలకు చెందిన అధికారులు, పోషకులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# గుణాత్మక విద్య, పరిశుభ్రతతో కూడిన మెనూ

**తల్లిదండ్రులు ఎట్టి పరిస్థితుల్లోనూ పిల్లల చదువును ఆపొద్దు : మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు**



**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 14( జనం సాక్షి):** గుణాత్మక విద్య... పరిశుభ్రతతో కూడిన మెనూ అందించడమే ప్రభుత్వ లక్ష్యం అని మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పిల్లలకు అందించే డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా శనివారం మెదక్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల పాఠశాల మరియు కళాశాలలో పథకాన్ని ప్రారంభించి, డైట్ మెనూ చాట్ ఆవిష్కరించి విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులందరూ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావుకు ఘన స్వాగతం పలికారు. అలాగే పాఠశాల/జూనియర్ కళాశాలలోని తరగతి గదులను, పరిసరాలను, వంట గదిని, కూరగాయలను, సరుకులను పరిశీలించి, మంచిగా ఏర్పాటు చేశారని నిర్వాహకులను మైనంపల్లి రోహిత్ రావ్ అభినందించారు. ఈ సందర్భంగా మెదక్ నియోజకవర్గ శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు మాట్లాడుతూ గుణాత్మక విద్య నాణ్యమైన మెనూ అందించి ప్రభుత్వ విద్యాలయాల్లో కార్పొరేట్ స్థాయి దీటుగా విద్యను అభ్యసించాలని ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోతుందన్నారు. వచ్చే పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని, అందుకు తగ్గట్లుగా కష్టంతో ఇష్ట పడి చదవాలని, చదువును ఎట్టి పరిస్థితుల్లోనూ మానేయకూడదని, జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలని శాసనసభ్యులు మైనంపల్లి రోహిత్ రావు సూచించారు. అంతకుముందు కొత్త డైట్ మెనూ బోర్డును విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులతో కలిసి శాసనసభ్యులు ఆవిష్కరించారు. అలాగే ఎస్‌ఓపీ హ్యాండ్ బుక్ ను విడుదల చేశారు. విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. ఈ కార్యక్రమంలో సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల మరియు కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ పద్మావతి, ఇతర ప్రజాప్రతినిధులు ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం అందించేందుకు చార్జీల పెంపు

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**



**బిజినేపల్లి డిసెంబర్ 14 ( జనం సాక్షి) :** ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో విద్యార్థినీ విద్యార్థులకు నాణ్యమైన భోజనం వడ్డించడమే ప్రభుత్వ లక్ష్యమని నియోజకవర్గ ఎమ్మెల్యే కూచుకుల్ల రాజేశ్ రెడ్డి అన్నారు. శనివారం బిజినేపల్లి మండల కేంద్రంలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం చేపట్టిన నూతన డైట్ ప్లాన్ ను ప్రారంభించారు. అనంతరంఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం సాంఘిక వసతి గృహాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించడమే లక్ష్యంగా మెస్ చార్జీలను పెంచడం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంమే లక్ష్యంగా గత 16 సంవత్సరాల క్రితం నిర్ణయించిన డైట్ చార్జీలను పెంచడం జరిగిందని తెలిపారు. అనంతరం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు ఈ సమావేశంలో ప్రిన్సిపాల్ సుమతి, తహసీల్దార్ శ్రీరాములు, ఎంపీడీవో కథలప్ప, కాంగ్రెస్ నాయకులు మిద్దె రాములు, గంగన మోనితిరుపతయ్య, అమృత రెడ్డి, వెంకటస్వామి, శ్రీనివాసులు, ఖలీలు, హరీశ్వర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి వీరేందర్, సైదులు, నజీర్, ముక్తార్, పండ్లపాష, మాన్య నాయక్, వాలియా నాయక్, రామ్ చందర్, పాఠశాల అధ్యాపకులు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కృషి విజ్ఞాన కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

**కౌడిపల్లి డిసెంబర్-14 (జనంసాక్షి) :** ఉపరాష్ట్రపతి పర్యటన నేపథ్యంలో కృషి విజ్ఞాన కేంద్రంలో ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. శనివారం క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం కృషి విజ్ఞాన కేంద్రాన్ని అదనపు కలెక్టర్ నగేష్‌తో కలిసి కలెక్టర్ సందర్శించారు. ఉపరాష్ట్రపతి జగదీప్ ధన్కడ్ ఈ నెల 25న మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం తునికి శివారులోని గ్రామీణ వికాస్ ఫౌండేషన్ ఏకలవ్య కృషి విజ్ఞాన కేంద్రానికి రానున్నారని విజ్ఞాన కేంద్రం నిర్వాహకులు చేస్తున్న ఏర్పాట్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. సేంద్రియ విధానం ద్వారా సాగు చేస్తున్న పంటలు వివరాలు రైతులతో ముఖాముఖి కార్యక్రమాలు ఏ విధంగా ఏర్పాటు చేస్తున్నారని నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కృషి విజ్ఞాన కేంద్రం శాస్త్రవేత్తలు తదితరులు పాల్గొన్నారు.





# చాల్కిలో భక్తిశ్రద్ధలతో శ్రీ మాణిక్ ప్రభు జాతరోత్సవం



**న్యాల్ కల్, డిసెంబర్ 14, (జనం సాక్షి) :** మండలంలోని చాల్కి గ్రామంలో శనివారం స్థానిక భక్తులు శ్రీ మాణిక్ ప్రభు జాతరోత్సవ వేడుకను భక్తిశ్రద్ధలతో ఘనంగా జరుపుకున్నారు. ప్రతి ఏటా జరుపుకునే ఉత్సవ వేడుకలో భాగంగా గ్రామానికి చెందిన భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజలు చేసి దర్శించుకున్నారు. అనంతరం స్థానిక భక్తులతో పాటు సమీపంలోని వివిధ గ్రామాలకు చెందిన వందలాది భక్తులకు మహాప్రసదాన్ని అందజేశారు. అనంతరం శ్రీ మాణిక్ ప్రభు పల్లకి సేవ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయం నుండి మొదలుకొని గ్రామంలోని ప్రధాన వీధుల గుండా ఆట, పాటలతో భజనలు చేస్తూ ఊరేగింపు చేపట్టారు. కార్యక్రమంలో ఉత్సవ నిర్వాహకులు, భక్తులు బాబురావు జోషి, వినోద్ జోషి, జనార్దన్ రెడ్డి, జీవన్ రెడ్డి, మారుతి, కాంతారెడ్డి, సిద్దయ్య స్వామి, నాగేష్, దత్తు, తదితరులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ మండలంలో నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

**న్యాల్ కల్, డిసెంబర్ 14, (జనం సాక్షి) :** మండలంలోని హద్నూర్ విద్యుత్ ఉప కేంద్రంలో సాధారణ విద్యుత్ మరమ్మత్తుల కారణంగా ఈ నెల 15, ఆదివారం మండలంలో విద్యుత్ సరఫరాను నిలిపి వేస్తున్నట్టు మండల విద్యుత్ అధికారి అర్జున్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు సరఫరాను నిలిపి వేయనట్లు, ఈ మేరకు వ్యాపారులు, చిరు వ్యాపారులు, రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని మండల విద్యుత్ అధికారి కోరారు.

## వనదుర్గమ్మను దర్శించుకున్న ఎమ్మెల్యే



**పాపన్నపేట,డిసెంబర్ 14(జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు అమ్మవారిని దర్శించుకున్నారు.అర్చకులు శంకర్ శర్మ దుర్గమ్మకు ప్రత్యేక పూజలు చేశారు.ఇందులో భాగంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్ రెడ్డి,కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నాయకులు భరత్ గౌడ్,నరేందర్ గౌడ్ తదితరులు ఉన్నారు.

## నాణ్యమైన భోజనం పెట్టాల్సిందే..



**తూప్రాన్ డిసెంబర్ 14( జనం సాక్షి ):** గురుకుల రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు నాణ్యమైన కౌశికాహారమైన భోజనాన్ని అందించడానికి ప్రభుత్వం 40 శాతం డైట్ చార్జీలను పెంచిందని ఇకనుండి నాణ్యమైన పోషకాహార మెనూ ప్రభుత్వం సూచించిన విధంగా తప్పనిసరిగా అమలు చేయాల్సిందేనని తూప్రాన్ తాసిల్దార్ విజయలక్ష్మి తెలిపారు, తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని తెలంగాణ సమీక్రుత బాలుర గురుకుల పాఠశాలలో నందు కామన్ డైట్ మెనూ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా తహసిల్దార్ మాట్లాడారు, ఈ కార్యక్రమంలో సహాయ సాంఘిక అధికారి లింగేశ్వర్, వసతి గృహ సంక్షేమ అధికారి జనార్ధన్, గిర్ధవార్ ప్రేమ, సంబంధిత సిబ్బంది విద్యార్థినుల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# విద్యార్థుల మౌలిక వసతుల కల్పనకు కృషి

**సిసి రోడ్డు నిర్మాణానికి 35 లక్షలు మంజూరు**

**జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య**

**గురుకుల పాఠశాలలో విద్యార్థినిలతో కలిసి సహపంక్తి భోజనం**



**రాయికోడు, డిసెంబర్ 14, (జనంసాక్షి)** విద్యార్థిని విద్యార్థులకు సంబంధించిన మౌలిక వసతులు కల్పించేందుకు రాష్ట్ర వైద్యా ఆరోగ్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ ఎనలేని కృషి చేస్తున్నారని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ప్రముఖ న్యాయవాది జి అంజయ్య స్పష్టం చేశారు. శనివారం మండల పరిధిలోని అల్లాపూర్ చౌరస్తాలో గల సాంఘిక సంక్షేమ శాఖ బాలికల గురుకుల పాఠశాలలో జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నరసింహులు లతో కలిసి ఆయన పాల్గొని ప్రసంగించారు. అంజయ్య మాట్లాడుతూ త్వరలోనే పాఠశాల విద్యార్థులకు క్రీడా సామాగ్రి, ల్యాబ్ పరికరాలు, తదితర స్టడీ మెటీరియల్ అందజేయనున్నట్లు చెప్పారు. మంత్రి సహకారంతో గ్రౌండ్ పనులు తుది దశకు వచ్చాయన్నారు. పాఠశాల కాంపౌండ్ వాల్ నుండి 35 లక్షల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరైనట్లు చెప్పారు. అనంతరం పాఠశాల ఆధ్వర్యంలో ప్రిన్సిపల్ దత్తురాణి,వైస్ ప్రిన్సిపల్ చంద్రకళ, అతిథులందరికీ శాలువ పూలమాలలతో ఘనంగా సన్మానించారు అంతకుముందు రాయికోడ్ లోని బిసి ఎస్సి వసతి గృహాలలో విద్యార్థులతో కలిసి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో షరీఫ్, డిప్యూటీ తాసిల్దార్ విజయకుమార్, పిఆర్ ఏఈ కోటయ్య,మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, నియోజకవర్గ కురుమ సంఘం అధ్యక్షులు నాగభూషణం, మాజీ ఎంపిటిసి జి విట్టల్, దుర్గారామ్ ,నాయకులు చరణ్, మోదేళ్ళ విట్టల్, మోహన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు



# పాఠశాలలో నో బ్యాగ్ డే

**విద్యార్థులకు ఆసనాలపై శిక్షణ**

**పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు**

**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14 (జనం సాక్షి ) :** ప్రతినెల రెండవ శనివారం సదాశివపేట పట్టణంలోని శాంతి నికేతన్ విద్యాలయంలో విద్యార్థులకు నో బ్యాగ్ డే కార్యక్రమంలో నిర్వస్తున్నారు. ఇందులో భాగంగా శనివారం పాఠశాలలో విద్యార్థులకు ఆసనాలపై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మాలి పటేల్ ప్రభు, ప్రిన్సిపాల్ అరవింద శ్రీ మాట్లాడుతూ ప్రతి నెల రెండో శనివారం నో బ్యాక్ డే విద్యార్థుల్లోని వ్యక్తిగత నైపుణ్యాన్ని వెలికి తీయడానికి నిర్వహించడం జరుగుతుంది. శనివారం విద్యార్థులకు ఆరోగ్య సూత్రాలు, యోగాసనాల ప్రాముఖ్యత, ఆహార అలవాట్లు, యోగ ఉపన్యాసకులు పల్వట్ల విష్ణువర్ధన్ రెడ్డి వివరించడం జరిగిందన్నారు.






బాల్యంలోనే విద్యతోపాటు ఆరోగ్యాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని, వయసు మీద పడిన తర్వాత జిమ్ములు,వాకింగులు లాంటి అవసరం లేకుండా చిన్నతనం నుండి శరీరానికి ఆసనాలు చేసి ఆరోగ్యంగా ఉండాలని సూచించారు. సెల్ఫోన్ వాడకం ద్వారా లాభాలు నష్టాలు అనే అంశంపై డ్రాయింగ్ పోటీలు, వ్యాసరచన పోటీలు, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ పోటీల్లో గెలపొందిన విద్యార్థులకు ప్రత్యేక బహుమతులు అందించడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మైనారిటీ కళాశాలలో కొత్త డైట్ మెనూ

**కమిషనర్ సి. హెచ్. తిరుపతి**

**జోగిపేట డిసెంబర్ 14 (జనంసాక్షి) :** అందోల్ జోగిపేట పురపాలక సంఘము పరిధిలో స్థానిక మైనారిటీ బాలుర జూనియర్ కళాశాలలో తెలంగాణ ప్రభుత్వం మెస్ డైట్ చార్జీలు 40% పెంచినందున నూతన డైట్ మెనూని మునిసిపల్ కమిషనర్ సి హెచ్ తిరుపతి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు ఈ సందర్బంగా పెరిగిన డైట్ ఛార్జిల వాళ్ల విద్యార్థులకు నాణ్యమైన పౌష్టాకహారం లభిస్తుందని విద్యార్థులకు ఈరోజు నుంచి కొత్త మెనూ ప్రకారం భోజన వసతి కల్పిస్తారని పేర్కొన్నారు. ఈ సందర్బంగా కళాశాల లోని వంటగది ని తనిఖీ చేసారు విద్యార్థులతో ఇంటరాక్ట్ అయి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు విద్యార్థిని విద్యార్థులతో కలిసి భోజనం చేసారు. ఈ కార్యక్రంలో కళాశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, ఆర్. ఐ. నారాయణ, శానిటేరి ఇన్స్ పేక్టర్ వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## కామన్ డైట్ ప్రోగ్రాం ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే




**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 14 (జనం సాక్షి ):** మెదక్ జిల్లాలోని నర్సాపూర్ పట్టణ సమీపం లోని అల్లూరి సీతారామరాజు గిరిజన గురుకుల పాఠశాల లో జరిగిన ట్రైబల్ వెల్ఫేర్ కామన్ డైట్ ప్రారంభోత్సవ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంబించారు. సీతారాంపూర్ గ్రామానికి చెందిన అల్లూరి సీతారామరాజు గురుకులంలో 9వ తరగతి చదువుతున్న సీ. హెచ్. సాకేత్ అనే విద్యార్థి ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి చిత్రపటాన్ని తన చేతితో అందంగా వేసి ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి అందజేయగా ఆమె సాకేత్ ని అభినందించారు. ఈ కార్యక్రమంలో డీసీపీ శిల్పావళి, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చంద్రా గౌడ్ ,నర్సాపూర్ బల్దియా అధ్యక్షులు అశోక్ గౌడ్ ఉపాధ్యక్షులు నయీం ఉద్దీన్ సీనియర్ నాయకులు,సత్యం గౌడ్ ,ప్రసాద్ ,మండల పార్టీ అధ్యక్షులు భోగ శేకర్, శివంపేట మండల అధ్యక్షులు రాజా రమణ గౌడ్ ,పట్టణ అధ్యక్షులు పంబల్ల బిక్షపతి , పట్టణ కౌన్సిలర్ లు సునితాబాల్ రెడ్డి , సరితఆంజనేయులు ,యువ నాయకులు తొంట వినయ్ , బొడ్ల నవీన్ గుప్త ,ప్రవీణ్ కుమార్ , మనోహర్ రెడ్డి ,మాయిని వీరేందర్ , సురేష్ గౌడ్,శ్రీకాంత్ రెడ్డి, హైమద్, విఠల్ ,సలీం, కృష్ణా గౌడ్, సాయి గౌడ్,సాకేత్ గౌడ్,సమీర్ నియోజకవర్గ స్థాయి ప్రజా ప్రతినిధులు హాజరు అయ్యారు.

# లోక్ అదాలత్ ద్వారా రాజీ రాజమార్గం




**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 14 (జనం సాక్షి )** : లోక్ అదాలత్ ద్వారా రాజీ రాజమార్గమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ శ్రీమతి జి భవాని చంద్ర తెలిపారు. జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, రాష్ట్ర న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సౌజన్యంతో సంగారెడ్డి కోర్ట్ ఆవరణలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ జి భవాని చంద్ర మాట్లాడుతూ రాజీ చేయదగ్గ పోలీస్ కేసులు, భార్యాభర్తల చిన్నచిన్న వివాదాలు, ఎక్సైజ్ కేసులు, బ్యాంక్ కేసులు తదితర కేసులు రాజీ చేయదగ్గ కేసులలో ఇరువర్గాలు లోక్ అదాలత్ ద్వారా రాజీ కుదుర్చుకోవచ్చని అన్నారు.క్షణికావేశంలో ఇరువర్గాలు చిన్న చిన్న తగాదాలు పడి కేసులు నమోదు జరిగి కోర్టు చుట్టూ తిరుగుతూ తమ తమ విలువైన సమయాన్ని వృధా చేసుకోకుండా కోర్టులో తమ పై ఉన్నటువంటి కేసులను రాజీచేసుకుని సామరస్యంగా స్నేహభావంతో కలిసిమెలిసి ఉండాలి అన్నారు.

లోక్ అదాలత్‌లో పరిష్కరించబడిన కేసులు 5138

1.క్రిమినల్ కాంపౌండేల్ కేసులు - 4656 2.సివిల్ కేసులు - 11 3.మోటారు వాహన ప్రమాద పరిహారం కేసులు - 16 నష్టపరిహారం రూ. 99,66,000, 4.ప్రీ లిటిగేషన్ కేసులు - 03, 5.బ్యాంకు రికవరీ కేసులు - 266, నష్టపరిహారం రూ. 1,90,11,500,6.సైబర్ క్రైమ్ కేసులు -103 , నష్టపరిహారం 10,43,343, 7.భూసేకరణ కేసులు -11, రూ .14,66,68,025, 8.విద్యుత్ చౌర్యం నిరోధక కేసులు -72, రూ. 2,00,000, లోక్ అదాలత్‌లో జిల్లా మొదటి అదనపు సెషన్ జడ్జి కే జయంతి, జిల్లా మూడో అదనపు సెషన్స్ జడ్జి జి. సునీత రవీంద్ర రెడ్డి, ప్రధాన సీనియర్ సివిల్ జడ్జి రాధాకృష్ణ చౌహాన్, జిల్లా ప్రధాన న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి బి.రమేష్ , మూడవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి, ఎక్సైజ్ కోర్టు పి. తేజశ్రీ సంగారెడ్డి జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, గవర్నమెంట్ లీడర్ ప్రభు ధాన్యం , పబ్లిక్ ప్రాసిక్యూటర్ సత్యనారాయణ, కోర్ట్ సిబ్బంది, అడ్వకేట్లు, బ్యాంకు అధికారులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్

### రాష్ట్ర అటవి పర్యావరణ, దేవాదాయ శాఖ మాత్యులు కొండా సురేఖ



**మెదక్ జిల్లా బ్యూరో డిసెంబర్ 14 (జనం సాక్షి):** విద్యార్థులకు పౌష్టికాహారం అందించేలా కామన్ డైట్ కార్యక్రమం ప్రారంభించినట్లు రాష్ట్ర అటవీ పర్యావరణ దేవాదాయ శాఖ మాత్యులు కొండ సురేఖ ఒక ప్రకటన విడుదల చేశారు. నర్సాపూర్ నియోజకవర్గంలో మంత్రి శనివారం పర్యటించారు. ప్రభుత్వం కామన్ డైట్ కార్యక్రమాన్ని ఉద్దేశించి మంత్రి మాట్లాడుతూ మెదక్ జిల్లాలో 80 ప్రభుత్వ విద్యాసంస్థల్లో 21,680 మంది అన్ని ప్రభుత్వ,సంక్షేమ,రెసిడెన్షియల్ పాఠశాలలో చదివే విద్యార్థులకు పౌష్టికాహారం అందించే దిశగా ప్రభుత్వం పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతుంది అన్నారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం డైట్ చార్జీలను పెంచిందని అన్నారు. జిల్లాలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టళ్లు, రెసిడెన్షియల్ పాఠశాలలను ఇకనుండి అధికారులు క్రమం తప్పకుండా తనిఖీ చేస్తారని, కొత్త డైట్ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందిస్తున్నారా? పరిశుభ్రతను పాటిస్తూ నాణ్యమైన ఆహార పదార్థాలు వినియోగిస్తున్నారా లేదా అన్నది పరిశీలిస్తారని అన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల సర్వే పరిశీలించిన ఎంపీడీవో



**ఉర్కొండ డిసెంబర్ 14 ( జనం సాక్షి ) :** మండలంలోని ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల సర్వే పరిశీలన నిమిత్తం ఊర్కొండపేట, జాకినాలపల్లి, ఇప్పపహాడ్ గ్రామాలను ఎంపీడీవో కృష్ణయ్య సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో దరఖాస్తుల పరిశీలన వేగవంతం చేయాలని త్వరగా సర్వే పూర్తి చేయాలని కార్యదర్శులకు ఆదేశించారు. కార్యక్రమంలో లక్ష్మణ్ నాయక్(ఎంపీఓ), కార్యదర్శులు ఇబ్రహీం, ముస్తఫా , ఏ. నరేందర్, జూనియర్ అసిస్టెంట్లు,అర్జీదారులు పాల్గొన్నారు.



## నాణ్యమైన భోజనాన్ని అందించండి

### జెడ్పి సీఈఓ ఎల్లయ్య

**తూప్రాన్ డిసెంబర్ 14 (జనంసాక్షి) :** విద్యార్థులకు నాణ్యమైన రుచి ఉన్న ఆహారాన్ని ప్రతిరోజు విద్యార్థులకు అందించాలని జెడ్పి సీఈఓ ఎల్లయ్య తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం గురుకులల్లో చదువుతున్న విద్యార్థుల డైట్ మరియు కాస్మటిక్ చార్జీలను 40% పెంచినందున మంచి భోజనాన్ని అందించాలని తెలిపారు. జిల్లా తూప్రాన్ మండలంలోని మహాత్మ జ్యోతిబాపూలే బాలికల గురుకుల పాఠశాలలో డైట్ చార్జీల పెంపుదల కార్యక్రమంను మెదక్ జిల్లా,జిల్లా పరిషత్ సీఈఓ ఎల్లయ్య ప్రారంభించారు. తూప్రాన్ మున్సిపల్ కమిషనర్ గణేష్ రెడ్డి, సిబ్బంది ఆధ్వర్యంలో గురుకుల పాఠశాలలో నూతన ప్రారంభించి అక్కడే సిబ్బందితో సహా భోజనం చేశారు.





## వైభవంగా వనదుర్గమ్మ పల్లకీ సేవా



**పాపన్నపేట,డిసెంబర్ 14(జనం సాక్షి):** పుడమి సాక్షిగా ప్రకృతి ఒడిలో వెలిసిన ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం.శనివారం పౌర్ణమి పురస్కరించుకుని పల్లకీ సేవా ఘనంగా నిర్వహించారు.పల్లకీని పూలతో సుందరంగా అలంకరించి ఉత్సవ విగ్రహాన్ని ప్రతిష్టించారు. ఆలయ రాజగోపురం, శివాలయం ముందు నుండి ఈ పల్లకీ సేవా కన్నుల పండువగా సాగింది.అర్చకులు శంకర్ శర్మ,పార్థివ శర్మ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు.ఆలయ ప్రాంగణం భక్తుల దుర్గమ్మ నామస్మరణతో మారు మోగింది.ఇందులో భాగంగా ఆలయ ఈఓ చంద్రశేఖర్,సిబ్బంది సూర్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల తనిఖీ చేసిన అందోల్ ఆర్డిఓ పాండు



**జోగిపేట డిసెంబర్14( జనం సాక్షి)** : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశానుసారం అందోల్ గురుకుల పాఠశాలను అందోల్ ఆర్డిఓ పాండు, శనివారం నాడు తనిఖీ చేశారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం 40% నేను చార్జీలు పెంచిందని దాని ప్రకారమే విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని వారు అధికారులకు సూచించారు, అనంతరం కళాశాలలోని తరగతి గదులను వంట సామాగ్రి, , పంట గదులను భోజనశాలలను వారు పరిశీలించారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సద్గుణమేరీ, పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

## న్యాల్‌కల్ వసతి గృహంలో నూతన డైట్



**న్యాల్ కల్, డిసెంబర్ 14, (జనం సాక్షి)** : రాష్ట్ర ప్రభుత్వం పక్షం సంవత్సరాల అనంతరం వసతి గృహాల విద్యార్థునీలకు 40 శాతం డైట్ చార్జీలు పెంచడంతో.. రాష్ట్ర ప్రభుత్వం, జిల్లా కలెక్టర్ వల్లూరి క్రాంతి ఆదేశం మేరకు శనివారం న్యాల్ కల్ లోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహంలో నూతన డైట్ ను మండల పరిషత్ అభివృద్ధి అధికారి రాజశేఖర్ ప్రారంభించారు. ఈ మేరకు ప్రతి విద్యార్థినికి పౌష్టిక ఆహారంతో పాటు కాస్మోటిక్ అవసరాలను తీర్చేందుకు ప్రభుత్వం గతంలో కంటే తాజాగా 200 శాతం మేర డైట్ చార్జీలను పెంచారని, ఎంపీడీఓ.. విద్యార్థినీలు, వారి తల్లులకు పలు ఆహార పోషక విలువలపై వివరించారు. నూతన డైట్ విధానం శనివారం నుండి అమలైందన్నారు. అనంతరం ఎంపీడీఓ, వసతిగృహం పర్యవేక్షకులు స్వరూప, తల్లులు, విద్యార్థినీలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.

## పుస్తెమట్టెలు అందజేత



**పాపన్నపేట, డిసెంబర్ 14 (జనంసాక్షి):** కొత్తపల్లి గ్రామానికి చెందిన సాదు రమేష్ కూతురు వివాహానికి ఆ గ్రామ మాజీ సర్పంచ్ కుమ్మరి జగన్నాథం శనివారం వారికి పుస్తె మట్టెలు అందజేశారు.ఈసందర్భంగా జగన్నాథం మాట్లాడారు.ప్రజా సేవే నా లక్ష్యమని సంపాదించిన దాంట్లో కొంత సమాజ సేవాకు వినియోగించడం సంతోషంగా ఉందన్నారు.పేదరికం నుండి నేను నేర్చుకున్న ప్రతి పాఠం నాలో మానవత్వాన్ని పెంపొందించిందని అన్నారు.ఇందులో భాగంగా ఏడుపాయల మాజీ డైరెక్టర్ మనోహర్,భారాస సీనియర్ నాయకులు దుర్గాదాస్,భూమేష్,మాజీ వార్డు మెంబర్లు సోమశేఖర్,శేఖర్,రాజు,రైతు వేదిక మాజీ డైరెక్టర్ యాదగిరి తదితరులు ఉన్నారు.

## సీఎంఆర్ఎఫ్ రిలీఫ్ ఫండ్ ఒక వరం



**మానవపాడు, డిసెంబర్ 14 (జనంసాక్షి )** : లబ్ధిదారులకు సీఎం ఆర్ఎఫ్ చెక్కులను అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు శనివారం అందజేశారు. మానవ-పాడు మండల పరిధిలోని కలుకుంట్ల గ్రామానికి చెందిన పద్మావతమ్మ కు సీఎంఆర్ఎఫ్ ద్వారా రూ 15,000 రూపాయలను అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రైవేటు కార్పొరేట్ ఆసుపత్రిలో ఖరీదైన వైద్య చికిత్స చేసుకోలేక ఆర్థిక ఇబ్బందులు పడుతున్న ఎన్నో కుటుంబాలకు రిలీఫ్ ఫండ్ ఆసరాగా నిలుస్తుందన్నారు. బాధితులు అవసరమైన సమయంలో సీఎం రిలీఫ్ ఫండ్ ను సద్వినియోగం చేసుకోవాలనిప్రజలకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ఆత్మలింగారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



# అవధూతమఠంలో వైభవంగా దత్తత్రేయ జయంతి వేడుకలు

**నారాయణపేట జిల్లా బ్యూరో(జనం సాక్షి):** నారాయణపేట జిల్లా కేంద్రంలోని సద్గురు అవధూత నరసింహ స్వామి మఠంలో శనివారం దత్త జయంతి ఉత్సవాలను మఠం కమిటి సభ్యులు వైభవంగా నిర్వహించారు. ఈసంద ర్భంగా ఉదయం సుప్రభా తసేవా కాకడహారతి పాద పూజ బిల్వార్చన అష్టోత్తర నియామవళి,పంచామృతా భిషేకం, పుష్పాభిషేకం యజ్ఞం మహిళల జ్యోల పాటలతో భక్తి పాటలతో బాజ బజంత్రిలతో స్వామి వారి డోలారోహణం నైవేద్యం మహా మంగళహారతి అనంతరం డాక్టర్ గీత విశ్వ నాథ్ ఆధ్వర్యంలో భక్తులకు పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు మఠం అభివృద్ధికి ఆర్థిక సహాయం అందించిన విశ్రాంత ఊపా ధ్యాయులు సుజాత ఎక్బొటె పెద్ద ఎత్తున భక్తులకు అన్న ప్రసాద వితరణ చేసిన డాక్టర్ గీత విశ్వనాథ్ ను మఠం కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించి స్వామి వారి తీర్థ ప్రస దాలను అందించారు ఈకార్యక్రమంలో మఠం కమిటీ సభ్యులు మహిళలు భక్తులు పాల్గొన్నారు

# ఈ నెల 17న పెన్షనర్స్ డే



**మక్తల్ డిసెంబర్ 14 (జనంసాక్షి) :** పట్టణ కేంద్రంలోని కన్యాకాపరమేశ్వరి దేవాలయంలో ఈనెల 17న జాతీయ పెన్షనర్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని, మక్తల్ నియోజకవర్గంలోని కృష్ణ, మాగనూర్, మక్తల్, నర్వ, ఊట్కూర్ మండలాలలోని రిటైర్డ్ ఎంప్లాయిస్ 500 మంది ఉన్నారని, మక్తల్ పెన్షనర్స్ సంఘ అధ్యక్ష కార్యదర్శులు బి.గోపాలం, బి.భాస్కర్ ఒక ప్రకటనలో తెలిపారు. పెన్షనర్స్ డేను ఘనంగా నిర్వహిస్తున్నామని, పెన్షనర్స్ అందరూ తప్పకుండా కార్యక్రమానికి పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని కోరారు. అలాగే పెన్షనర్స్ అందరికీ ప్రభుత్వము వెంటనే నూతన పిఆర్సి ప్రకటించాలని, రావాల్సిన నాలుగు డిఏలను నగదు రూపంలో చెల్లించాలని, ఉచిత వైద్య సేవలు అందించాలని, మక్తల్ పెన్షనర్స్ భవన నిర్మాణం కొరకు 400 గజాలు కేటాయించాలని అధ్యక్షుడు బి.గోపాలం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి సిద్ధి లింగయ్య, రాష్ట్ర నిర్వాణ కార్యదర్శి సూర్య ప్రకాష్ పాల్గొన్నారు.

# హాస్టల్లో సహపంక్తి భోజనాలు చేసిన అధికారులు



**మల్దకల్ డిసెంబర్ 14 (జనం సాక్షి)** మండల కేంద్రంలోని ఎస్సీ హాస్టల్ బాలుర వసతి గృహంలో కొత్త మెనూను ప్రారంభమైంది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ ఝాన్సి రాణి,సీఐ శ్రీనివాస్,ఎంపిడిఓ ఆంజనేయ రెడ్డి,ఎస్సై నందికర్,ఎంఈఓ సురేష్, ఎంపీఓ,రాజశేఖర్, వడ్డేపల్లి ఎస్సై సంతోష్ పాల్గొని మెనూ శనివారం అందించారు. విద్యార్థులకు ప్రభుత్వము కొత్త మెనూ ప్రకారం భోజనం అందించాలని ఆదేశాలు జారీ చేసింది. తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రభుత్వ గురుకుల వసతి గృహాలు, సాంఘిక వసతి గృహాలలో సహపంక్తి భోజనాలు అధికారులు,విద్యార్థులు తల్లిదండ్రులు చేశారు. విద్యార్థులు అన్నీ అవకాశాలు ఉపయోగించు కొని విద్యలో రాణించి భవిష్యత్తు మంచి ఉద్యోగాలు పొంది సమాజానికి సేవ చేయాలని కోరారు.

# అంజన్న సన్నిధిలో ఎమ్మెల్యే మాతృమూర్తి



**ఉర్కొండ, డిసెంబర్ 14 (జనంసాక్షి) :** మండలంలోని ఊరుకొండ పేట శ్రీ పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయానికి జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి మాతృమూర్తి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి ఆశీర్వాదం తీసుకున్నారు. ఆలయ అర్చకులు సిబ్బంది మండల కాంగ్రెస్ నాయకులు సమీ , శ్రీను, మనోహర్ రెడ్డి తదితరులు ఘనంగా స్వాగతం పలికి శాలువాతో సత్కరించారు.

# విద్యార్థులు జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

## వనపర్తి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి



**వనపర్తి బ్యూరో డిసెంబర్ 14( జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల కోసం, వారి భవిష్యత్తు కోసం ఎంతో వెచ్చిస్తోందని విద్యార్థులు వాటిని సద్వినియోగం చేసుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పేర్కొన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ వసతి గృహాల్లో ఉండి చదువుకునే విద్యార్థులకు మెస్ చార్జీలు పెంచిన నేపథ్యంలో శనివారం మర్రికుంటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ రెసిడెన్షియల్ పాఠశాలలో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమాలకు కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ కొత్త కామన్ డైట్ మెనూ చార్ట్ ను ఆవిష్కరించారు. కలెక్టర్ మాట్లాడుతూ పిల్లల శారీరక మానసిక ఆరోగ్యాన్ని పెంపొందించే విధంగా ప్రభుత్వం కొత్త డైట్ మెనూ ప్రారంభించిందని చెప్పారు. ఈ కొత్త డైట్ మెనూ ద్వారా విద్యార్థులకు చక్కటి ఆహారం లభించనుందని చెప్పారు. ప్రభుత్వ వసతి గృహాల్లో చదువుకునే విద్యార్థులకు 40 శాతం మెస్ చార్జీలు, దాదాపు 200 శాతం కాస్మటిక్ చార్జీలు ప్రభుత్వం పెంచిందని చెప్పారు. ఇతర రాష్ట్రాల్లో ఎక్కడ రెసిడెన్షియల్ స్కూల్ లేదా కాలేజీ అనే కాన్సెప్ట్ లేదని, కేవలం మన రాష్ట్రంలో మాత్రమే ఇంత గొప్ప కాన్సెప్ట్ ఉందని అన్నారు. కాబట్టి విద్యార్థులు ప్రభుత్వం అందిస్తున్న ఈ అవకాశాల్ని,ఈ సదుపాయాలను చక్కగా వినియోగించుకొని జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. రాబోయే రోజుల్లో జరగబోయే ఇంటర్ బోర్డు పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులను హైదరాబాద్ లోని ఐఐటీ లేదా ఉస్మానియా యూనివర్సిటీల సందర్శనకు తీసుకువెళ్తానని కలెక్టర్ చెప్పారు. విద్యార్థులు తమ తల్లిదండ్రుల ద్వారా బయటనుంచి ఎలాంటి ఆహార పదార్థాలను తెప్పించుకోవద్దని కలెక్టర్ సూచించారు. అదేవిధంగా విద్యార్థులు ఆటలాడిన తర్వాత పరిశుభ్రతను పాటించాలని, తినే ముందు చేతులు శుభ్రంగా కడుక్కోవాలి అని చెప్పారు. కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ పాఠశాలలో మెస్ కమిటీ ఉందా అని అడిగారు. తప్పనిసరిగా మెస్ కమిటీ ఉండాలని విద్యార్థులు తమకు వచ్చే ఆహార పదార్థాలు వాటి సామాగ్రిపై పర్యవేక్షణ ఉంచాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థులతో ఏర్పాటు చేసిన సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి ఖగవాన్, గిరిజన సంక్షేమ పాఠశాల ప్రిన్సిపల్ సరస్వతి, ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులందరికీ ఒకే భోజనం

## ఇన్చార్జి అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు, జిల్లా ఇరిగేషన్ అధికారి శ్రీనివాసులు



**మానవపాడు, డిసెంబర్ 14. (జనం సాక్షి ) :** ప్రతి పాఠశాలలో కామన్ డైట్ ప్లాన్, కాస్మోటిక్ చార్జీల పెంపుదలతో విద్యార్థులకు నాణ్యతమైన ఆహారం, విద్య అందుతుందని ఇంచార్జ్ అడిషనల్ కలెక్టర్ నర్సింగరావు శనివారం అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇలాంటి బృహత్తరమైన కార్యక్రమం ఏర్పాటు చేయడం, విద్యార్థులు ఎక్కడ చదివిన తారతమ్యం లేకుండా కామన్ డైట్ పెట్టడం అనేది హర్షనీయమని డిస్టిక్ ఇరిగేషన్ అధికారి శ్రీనివాసులు అన్నారు. విద్యార్థులకు సరైన భోజన వసతులు కాస్మోటిక్ చార్జీలు చెల్లించకుండ విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అందరికీ ఒకే విధంగా డైట్, కాస్మోటిక్ చార్జీల పెంపు చేశారని గుర్తు చేశారు. మానవ-పాడు బాలికల వసతి గృహంలో అడిషనల్ కలెక్టర్, ఉండవెల్లి గురుకుల పాఠశాలలో జిల్లా ఎడ్యుకేషన్ అధికారి ఇట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. విద్యార్థులు కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకొని ఉన్నత చదువులు చదవాలని, ఎక్కడైనా మెనూలో పొరపాటు జరిగితే విద్యార్థులు స్వయంగా చెప్పవచ్చని తెలిపారు. వసతి గృహాల్లో ఉన్న వార్డెన్లు కూడా నిర్లక్ష్యంగా చేయకుండా మెనూ ప్రకారం భోజనాన్ని అందించాలని తెలిపారు. కార్యక్రమంలో తాసిల్దార్ వహీదా ఖాతున్, ఎంపీడీవో భాస్కర్, వార్డెన్ పుష్కలత, గురుకుల ప్రిన్సిపాల్, మహిళా సంఘాల సభ్యులు, తల్లిదండ్రులు ఉన్నారు.



# ‘పాయల్’కే తెలంగాణ బీజేపీ పగ్గాలు..!?

**హైదరాబాద్(జనంసాక్షి) :** ఆదిలాబాద్ జిల్లాకు చేరిన నేత, బీజేపీ ఎమ్మెల్యే పాయల్ శంకర్‌కే రాష్ట్ర అధ్యక్ష పదవి రానుందని విశేషంగా తెలుస్తుంది. ఆయనకే ఇవ్వాలని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అధిష్టానం ముందు ప్రతిపాదన పెట్టినట్టు ఢిల్లీ వర్గాల సమాచారం. పార్టీ కోసం అహర్నిశలు కృషి చేసిన పాయల్ శంకరుకే అవకాశం ఇస్తే బాగుంటుందని బలంగా తన వాదన వినిపించినట్టు ఆయన సన్నిహితులు చెబుతున్నాయి. శంకర్ కూడా బీసీ సామాజిక వర్గానికే చెందినవారని, అందుకే ఆయన ప్రతిపాదిస్తున్నట్టు భోగట్టా. ఇప్పటికే ఇద్దరు, ముగ్గురు నేతలు బిజెపి అధ్యక్షుడి రేసులో ఉండటం, తాజాగా పాయల్ శంకర్ పేరు తెరపైకి రావడంపై రాష్ట్రంలో బిజెపి రాజకీయాలు చాలా ఆసక్తికరంగా మారాయి.




# వి సెల్ ఓవర్ కం సంస్థ నిరుపేదలకు అండ

## ట్రస్ట్ సేవా కార్యదర్శి బి.అపర్ణ

**వీపనగండ్ల (జనం సాక్షి) :** వీపనగండ్ల గ్రామానికి చెందిన అశోక్, అన్నపూర్ణ దంపతుల కుమారుడు లోక్ చంద్ వయసు 7 సంవత్సరాలు అనారోగ్యంతో బాధపడుతున్న విషయాన్ని మండల ఇన్స్పెక్టర్ కే.రాణి ద్వారా తెలుసుకొని బాలుని ఆరోగ్య చికిత్స కోసం వి సెల్ ఓవర్ కం అనే సేవా సంస్థ ద్వారా కార్యదర్శి బి.అపర్ణ, ఎస్పీ రావుల గిరిధర్ 25 వేల రూపాయల ఆర్థిక సహాయం తల్లిదండ్రులకు అందించారు. ఈ సందర్భంగా ఎస్పీ గిరిధర్, సంస్థ కార్యదర్శి బి అపర్ణ మాట్లాడుతూ... ట్రస్టు ద్వారా ప్రతి నెల ఒక కుటుంబానికి ఆర్థిక సహాయం చేస్తున్నామని తెలిపారు. ప్రతి ఒక్కరూ సేవా దృక్పథం కలిగి నిరుపేదలకు స్వచ్ఛందంగా సహాయం చేయాలని వారు పిలుపునిచ్చారు. ట్రస్టు ద్వారా నిరుపేదలకు ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి వెంకటేశ్వర్లు, వీపనగండ్ల మండల ఎస్సై కే రాణి,ఎస్పీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు. తమ కుమారుడి ఆరోగ్య చికిత్స కోసం సహాయం అందించిన ఎస్పీ గిరిధర్, సేవా సంస్థ కార్యదర్శి బి అపర్ణ ,కె రాణి లకు కృతజ్ఞతలు తెలిపారు.

# తిమ్మప్ప స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే సతీమణి



**మల్దకల్ డిసెంబర్ 13 (జనంసాక్షి)** మండల కేంద్రంలోని శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి 12 గంటలకు ఎమ్మెల్యే సతీమణి బండ్లజ్యోతికి పూర్ణకుంభంతో స్వాగతం పలికారు.ఎమ్మెల్యే సతీమణి బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి కళ్యాణ మహోత్సవం సందర్భంగా స్వామి పట్టు వస్త్రాలు సమర్పించారు.శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే సతీమణి స్వామివారి ఆశీస్సులు ఎమ్మెల్యే సతీమణి మాట్లాడుతూప్రతి



సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా తిమ్మప్ప స్వామి బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయని,వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించడం జరిగింది.

స్వామి వారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ రైతులకు వ్యవసాయ వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో దినదిన అభివృద్ధి చెందాలని కోరారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గడ్డంకృష్ణారెడ్డి, మధుసూదన్ రెడ్డి,సత్య రెడ్డి,విక్రమ్ సింహారెడ్డి, సింగల్ విండో ఛైర్మన్ తిమ్మారెడ్డి,మాజీ ఎంపీపీ రాజారెడ్డి,మాజీ జడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, ఆలయఛైర్మన్ ప్రహల్లాద రావు,నాయకులు అజయ్, వెంకటన్న, నర్సింహులు, రాముడు, నరేందర్, మధునాయకి, చంద్రశేఖర్ రెడ్డి, శేషంపల్లి నర్సింహులు,దేవేందర్ రెడ్డి,భాస్కర్ గౌడ్, పరశు రాముడు,ప్రవీణ్, నాయకులు పాల్గొన్నారు.

# కనులపండుగగా అంజన్న ప్రభోత్సవం




**మక్తల్ డిసెంబర్ 14 (జనంసాక్షి)** : మక్తల్ పట్టణంలో వెలిసిన శ్రీ పడమటి ఆంజనేయ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం ప్రభోత్సవం వైభవంగా నిర్వహించారు. ఆంజనేయ స్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించి ప్రభోత్సవం ఆలయం నుండి బాల ఆంజనేయ స్వామి ఆలయం వరకు వేలాదిమంది భక్తుల మధ్య ప్రభోత్సవం నిర్వహించారు. అంతకుముందు ఆలయ ప్రాంగణంలో పవనామ హోమం నిర్వహించారు. వేలాది మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. ప్రభోత్సవ కార్యక్రమాన్ని స్థానిక సీఐ ఆధ్వర్యంలో పోలీసులు భారీ బందోబస్తు నిర్వహించారు.ఈ ప్రభోత్సవ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త ప్రాణెష్ చారి, ఈవో శ్యాంసుందరాచారి, మక్తల్ సీఐ చంద్రశేఖర్, మక్తల్ యస్ ఐ వై భాగ్యలక్ష్మి రెడ్డి, మాగనూరు యస్ ఐ అశోక్ బాబు, కృష్ణ యస్ ఐ నవీద్ వేలాది మంది భక్తులు పాల్గొన్నారు.

# ఘనంగా దత్త జయంతి వేడుకలు



**మక్తల్ డిసెంబర్ 14 (జనంసాక్షి)** : మక్తల్ మండలంలోని కర్ని మారుతీ దత్తాత్రేయ స్వామి ఆలయంలో శనివారం దత్త జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దత్తాత్రేయ స్వామి వారి ఉత్సవ విగ్రహం తో గ్రామంలోని ప్రధాన వీధుల గుండా పల్లకి సేవ నిర్వహించారు. అనంతరం సాయంత్రం ఏడు గంటలకు ఆలయంలో దత్తాత్రేయ స్వామి వారి తొట్ల కార్యక్రమాన్ని నిర్వహించి, భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ప్లాస్టిక్‌ను నివారిద్దాం పర్యావరణాన్ని కాపాడుకుందాం



**రాజోలి, డిసెంబర్ 14 (జనంసాక్షి) :** ప్లాస్టిక్‌ను నివారించి, పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని షేక్ అస్లాం షరీఫ్ అన్నారు. శనివారం శాంతినగర్ సేవా సమితి వడ్డేపల్లి సభ్యులు సమావేశం నిర్వహించారు. సేవా సమితి దృష్టికి వచ్చిన పలు సమస్యలు చర్చించారు. మున్సిపాలిటీ పరిధిలో ప్లాస్టిక్ నిర్మూలనకు పూర్తి స్థాయిలో కృషి చేద్దామని తీర్మానం చేశారు. భవిష్యత్తు కార్యాచరణ గురించి చర్చించారు. అనంతరం సేవా సమితికి అన్ని విధాలా సహకారం అందిస్తున్న మీ సేవ రవి, సోమశేఖర్‌కు శాలువాతో సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో షేక్ అస్లాం షరీఫ్, దాసువరం నాగరాజ్, మహేష్, రమేష్, మాలిక్, హరీష్, రాకేష్ పాల్గొన్నారు.



# కన్నుల పండుగ.. శ్రీ తిమ్మప్ప స్వామి తెప్పోత్సవం

**మల్దకల్,డిసెంబర్ 14 (జనంసాక్షి)** మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా శనివారం శ్రీనివాసుని ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపుగా పుష్కరిణి వద్దకు తీసుకువచ్చి హంస వాహనంపై శ్రీ తిమ్మప్ప స్వామి తేప్పోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. వందలాదిమంది భక్తులు పుష్కరిణిలో శ్రీనివాసుని తెప్పోత్సవ కార్యక్రమాన్ని కన్నుల పండుగగా తిలకించారు.ఆలయ చైర్మన్ పట్వారి ప్రహ్లోద రావు,ఈవో సత్య చంద్రారెడ్డి ఆధ్వర్యంలో బ్రహ్మోత్సవాలు జరుగుతున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు భక్తులు హాజరయ్యారు.

# గుర్తుతెలియని వాహనం ఢీకొని మహిళ మృతి



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 14 (జనంసాక్షి) :** జిల్లా కేంద్రంలోని ఐజ రోడ్డులో శుక్రవారం గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని మహిళ(45) మృతి చెందినట్లు పట్టణ ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు. మహిళ మృతదేహాన్ని జిల్లా ఆసుపత్రిలోని మార్చురీలో ఉంచడం జరిగిందని,మహిళకు సంబంధించిన వారు ఎవరైనా ఉంటే పట్టణ ఎస్ఐని సంప్రదించాలని,కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ కళ్యాణ్ కుమార్ తెలిపారు.





# విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

## మహబూబ్ నగర్ జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి

**మహబూబ్ నగర్ బ్యూరో (జనం సాక్షి) :** విద్యార్థులు శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉంటేనే చదువు పై శ్రద్ధ చూపుతారని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సంక్షేమ వసతి గృహాలు, రెసిడెన్షియల్ పాఠశాలల్లో డైట్, కాస్మోటిక్స్ చార్జీల పెంపు ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా జడ్చర్ల పట్టణం లోని కావెరమ్మ పేట లో తెలంగాణ మైనార్టీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా కలెక్టర్ పాఠశాల, జూనియర్ కళాశాలలోని తరగతి గదులను, పరిసరాలను, వంట గదిని, స్టోర్ రూం లో బియ్యం, కూరగాయలను, తదితర సరుకులను పరిశీలించారు. పదవ తరగతి ఏ సెక్షన్, 5 వ తరగతి ఏ, బి సెక్షన్ లలో చదువుతున్న విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. ఇంగ్లీష్ తదితర పాఠ్యాంశాలను చదివించారు.పాఠశాలలో అందిస్తున్న సౌకర్యాలు, బోధన, ఆహారం నాణ్యత గురించి విద్యార్థులతో కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. పాఠశాలలో భోజనం రుచిగా, నాణ్యతతో అందిస్తున్నట్లు, ఉపాధ్యాయుల బోధన విధానం బాగా ఉందని తెలిపారు. విద్యార్థినులు ఇంగ్లీష్ లో కష్టమైన పదాలను రాసుకుని అర్థం తెలుసుకుంటే బాగా అర్థం అయి గుర్తుండి పోతాయని అన్నారు. వచ్చే పదవ తరగతి పరీక్షల్లో మంచి ఫలితాలు సాధించాలని, అందుకు తగ్గట్లుగా కష్టంతో ఇష్ట పడి చదవాలని, జీవితంలో ఉన్నత విలువలతో కూడిన లక్ష్యాలను ఛేదించాలని కలెక్టర్ సూచించారు.

# గ్రూప్ -2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 (బి.ఎన్.ఎస్.ఎస్) అమలు

## మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి



**మహబూబ్‌నగర్ బ్యూరో (జనం సాక్షి) :** మహబూబ్ నగర్ జిల్లాలో ఈనెల 15,16 తేదీలలో జరిగే గ్రూప్-2 పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 1 6 3 బి.ఎం.ఎస్.ఎస్(భారతీయ నాగరిక్ సురక్ష సంహిత) అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీడీ జానకి తెలిపారు. జిల్లాలో మొత్తం 54 పరీక్ష కేంద్రాల్లో 20,584 మంది అభ్యర్థులు పరీక్షలకు హాజరవుతారని, గ్రూప్- 2 పరీక్షల సందర్భంగా15 వ తేదీ ఉదయం 6 గంటల నుంచి16 తేదీ సాయంత్రం 6 వరకు అంక్షలు అమలులో ఉంటాయని, పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్, జిరాక్స్ షాపులు, స్టేషనరీ దుకాణాలు ముసివేయాలని సూచించారు. ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ తెలిపారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవటం జరిగిందన్నారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను మరింత పటిష్టం చేయడం జరిగిందని అన్నారు. నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ తెలిపారు.

# పాఠశాల ఘటనపై గ్రామస్తులు విద్యార్థుల తల్లిదండ్రుల ఆరా



**చేర్యాల (జనంసాక్షి) డిసెంబర్ 14 :** చేర్యాల మండలంలోని వేచరేణి గ్రామంలోని జిల్లా పరిషత్ పాఠశాలలో శుక్రవారం విద్యార్థులతో పనిచేస్తున్నారని సోషల్ మీడియాలో కొన్ని పత్రికల్లో వచ్చిన వార్తలను గ్రామస్తులు తీవ్రంగా ఖండించారు. ఈ ఘటనపై శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ.. భోజన విరామ సమయంలో విద్యార్థులు సరదాగా తట్ట, పారలతో ఆడుకున్నారని, కానీ విద్యార్థులతో ఎలాంటి పనిచేయించలేదని తేల్చి చెప్పారు. ఈ విషయంపై ప్రధానోపాధ్యాయులను వివరణ కోరగా ఇలాంటి చిన్న చిన్న సంఘటనలు కూడా పునరావృతం కాకుండా చూస్తామని తెలిపారు.